: www.aknu.edu.in
: nannayavani@aknu.edu.in
: nannayanewstv
: Adikavi Nannaya University
: 9701293231

చాళుక్య ద్వారము
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ADIKAVI NANNAYA UNIVERSITY

విశ్వవిద్యాలయ స్థాయి తొలి తెలుగు వార పత్రిక

# నన్నయ వాణి

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

గౌరవ సంపాదకులు
ఆచార్య మొక్కా జగన్నాథరావు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య తుపాకుల అశోక్
కుల సచివులు

సంపాదకులు
డా.తలారి వాసు, సహాయాచార్య, తెలుగు శాఖ
పువ్వుల ఆనంద్, ప్రజా సంబంధాల అధికారి, కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 2 | సంచిక : 43 | 01-08-2022 | పుటలు : 4

## భౌతికశాస్త్రంపై పట్టు సాధించాలి



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు

**27.07.22 (మీడియాసెల్)** అన్ని శాస్త్రాలతో సంబంధం ఉన్న భౌతికశాస్త్రంపై విద్యార్థులు పట్టుసాధించాలని, భౌతికశాస్త్రంలో మంచి అవకాశాలు ఉన్నాయని వాటిని సాధించాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం నేషనల్ అన్వేషిక ఎక్స్పరిమెంటల్ స్కిల్ టెస్ట్ (ఎన్.ఎ.ఇ.ఎస్.టి - 2022) నిర్వహించారు. యూనివర్సిటీ సెమినార్ హాల్ లో జరిగిన పరీక్షలను పరిశీలించిన వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. భౌతికశాస్త్రానికి ఇతర శాస్త్రాలతో ఎక్కువ సంబంధం ఉంటుందని, భౌతికశాస్త్రంపై విద్యార్థులు పట్టుసాధించాలని తెలియజేసారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ మరియు క్వాంటిమ్ ఫిజిక్స్ అలుమ్ని అసోసియేషన్ సహకారంతో డిపార్టమెంట్ ఆఫ్ ఫిజిక్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్.ఎ.ఇ.ఎస్.టి - 2022 పరీక్షలలో ఉభయగోదావరి జిల్లాల నుండి 250 మంది హాజరయ్యారన్నారు. ఈ స్క్రీనింగ్ పరీక్షలలో ప్రతిభ కనపరచిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి ప్రిలిమ్స్ పరీక్షలకు ఎంపికవుతారని తెలిపారు. విశ్వవిద్యాలయ స్థాయిలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేస్తారన్నారు. యూనివర్సిటీలో చక్కని కార్యక్రమాన్ని నిర్వహించిన ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ ఆంధ్రప్రదేశ్ ఈసీ మెంబర్, రిజినల్ కోఆర్డినేటర్ డా.ఎస్.రాజ్యలక్ష్మిని వీసీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఓ.ఎస్.డి.ఆచార్య ఎస్.టేకి, ప్రిన్సిపాల్ ఆచార్య కె.రమణేశ్వరి, కన్వీనర్ డా.ఎస్.రాజ్యలక్ష్మి, రేవతి సైన్స్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ కె.కృష్ణసాయి, యూటీఎఫ్ జనరల్ సెక్రటరీ ఎ.ప్రసాద్ బాబు, ఐ.ఎ.పి.టి.మెంబర్ బి.ఎల్.వి.ఎన్.ఆనందబాబు, రిసోర్స్ పర్సన్ వి.రాజశేఖర్, జడ్జస్ డా.వై.సుష్మప్రియ, డా.ఎం.గోపాలకృష్ణ, బి.వి.వంశీకృష్ణ, డా.కె.ఎఫ్రాయిమ్ బాబు, డా.కె.వి.ఎస్.ఎన్.రాజు, జి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

---


## వైభవంగా రావిశాస్త్రి శతజయంతి సదస్సు ప్రారంభం

### రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్


రావిశాస్త్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**29.07.22 (మీడియాసెల్)** రావిశాస్త్రిగా సుపరిచితుడైన రాచకొండ విశ్వనాథశాస్త్రి శతజయంతి అంతర్జాతీయ సదస్సు వైభవోపేతంగా ప్రారంభమయిందని రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ ఆధ్వర్యంలో "రావిశాస్త్రి సాహిత్య సమాలోచనం" మూడురోజుల అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, రావిశాస్త్రి కుమారుడు రాచకొండ ఉమాకుమారశాస్త్రి, మహర్షి సాత్యవతేయ విజ్ఞాన పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య రంకిరెడ్డి రామమోహనరావు, సదస్సు కన్వీనర్, తెలుగుశాఖాధ్యక్షులు డా.కె.వి.ఎన్.డి.వరప్రసాద్ లు హాజరై జ్యోతిప్రజ్వల చేసి రావిశాస్త్రి చిత్రపటానికి పూలమాల వేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర మాండలికంలో, అట్టడుగు వర్గాల భాషలో అత్యంత ప్రతిభావంతంగా, హితేన సహితం సాహిత్యం అనే దానిని నిజం చేస్తూ సాహిత్యాన్ని సృష్టించిన సాహితీవేత్త రావిశాస్త్రి అని కొనియాడారు. ఆ మహనీయుని సాహిత్యాన్ని, సాహిత్యంలోని లోతులను, నేటి సమాజానికి అందించాలనే గొప్ప ఉద్దేశంతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అంతర్జాతీయ సదస్సును నిర్వహించడం అభినందనీయమన్నారు. రావిశాస్త్రికి తెలుగు సాహిత్యంలో విశిష్టమైన స్థానం ఉందన్నారు. విభిన్న వస్తువులతో నవల, కథానిక, నాటిక, నాటకం మనకందించిన రావిశాస్త్రి వృత్తి రీత్యా న్యాయవాది అని గుర్తుచేసారు. సమాజహితం కోరుకొనే రావిశాస్త్రి సాహిత్యాన్ని తెలుగువారంతా తెలుసుకుని, భవితరాలకు తెలియజేయాలన్నారు. తరువాత రావిశాస్త్రి కుమారుడు రాచకొండ ఉమాకుమారశాస్త్రి, రంకిరెడ్డి రామమోహనరావు మాట్లాడుతూ కాంగ్రెస్ వాదిగా ఉన్న దశనుంచి కమ్యూనిస్టుగా మారి, విరసం స్థాపకుల్లో ఒకరయ్యారిగా ఎదిగిన తీరును ప్రస్తావించారు. సాహిత్యంలో దీనులను ఉద్ధరించడానికి ప్రయత్నించినతీరును ఈయన సాహిత్యంలోని పాత్రల ద్వారా గమనించవచ్చన్నారు. రావిశాస్త్రి శతజయంతి ఉత్సవాలను విశాఖలో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలియజేసారు. సదస్సు కన్వీనర్ డా.కె.వి.ఎన్.డి.వరప్రసాద్ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో "రావిశాస్త్రి సాహిత్య సమాలోచనం"పై అంతర్జాతీయ సదస్సును నిర్వహించడానికి సహకరించిన వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావుకు కృతజ్ఞతలు తెలిపారు. వీసీ ప్రోత్సహంతో కోవిడ్ కాలంలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ లు నిర్వహించామని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాల నిర్వహిస్తామని తెలియజేసారు. తరువాత ఆన్లైన్ ద్వారా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, యోగివేమన విశ్వవిద్యాలయం ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, కంప్యుటేషనల్ లింగ్విస్ట్ (ఆపిల్-అమెరికా) డా.కె.గీత, ఆంధ్రవిశ్వకళాపరిషత్ ఆచార్య కె.మలయవాసిని, ఆచార్య వెలమల సిమ్మన్న, ఆచార్య కొలకలూరి ఆశాజ్యోతి, వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆచార్య శివుని రాజేశ్వరి, కర్నాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయం ఆచార్య ఎం.రామనాథం నాయుడు, యోగివేమన డా.ఎన్.ఈశ్వరరెడ్డి తదితరులు హాజరై రావిశాస్త్రి సాహిత్యంపై ఉపన్యసించారు. అనంతరం అతిథులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ డా.కేవీయన్డీ వరప్రసాద్, కో-కన్వీనర్లు డా.తలారి వాసు, డా.టి.సత్యనారాయణ, డా.డి.లక్ష్మీనరసమ్మ, డా.పి.ఎ. నాయుడు, డా.పి.రాజశేఖర్, యస్ .రామకృష్ణ, డా. సిహెచ్ . మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## రావిశాస్త్రి శతజయంతి ముగింపు సదస్సు




**31.07.22 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ ఆధ్వర్యంలో "రావిశాస్త్రి సాహిత్య సమాలోచనం" మూడురోజుల అంతర్జాతీయ సదస్సు ఆదివారంతో ముగిసింది. ఈ సందర్భంగా అధ్యక్షత వహించిన ఎల్వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రావిశాస్త్రి సాహిత్య సమాలోచన అనే పేరుతో మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు చేయడమనేది ఒక అద్భుతమైన విషయమని అన్నారు. రావిశాస్త్రి సిద్ధాంతాలు, కమ్యూనిజ సిద్ధాంతాలు నేటి కాలానికి కూడా అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ డా.కేవీయన్డీ వరప్రసాద్, కో-కన్వీనర్లు డా.టి.సత్యనారాయణ, డా.డి.లక్ష్మీనరసమ్మ, డా.నాయుడు పాల్గొన్నారు.

## సదస్సుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు



ఆన్లైన్ లో జరిగిన అంతర్జాతీయ సదస్సుకు డా. ఎల్.వి.కృష్ణారెడ్డి , పూర్వ రిజిస్ట్రార్ , విక్రమసింహపురి యూనివర్సిటీ అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో రావిశాస్త్రి సాహిత్యంపై 70 పరిశోధన పత్రాలు వచ్చాయని వీటిని ఐ.ఎస్.బి.ఎన్ నెంబర్ తో పుస్తకరూపంలో ప్రచురిస్తామని చెప్పారు. మూడు రోజుల అంతర్జాతీయ సదస్సుకు సహకరించిన వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు, రిజిస్ట్రార్ ఆచార్య టి. అశోక్, ఓ ఎస్ డి ఆచార్య ఎస్.టేకి, తెలుగుశాఖ అధ్యాపకులు, కో కన్వీనర్లకు కృతజ్ఞతలు. విక్రమ సింహపురి పూర్వ రిజిస్ట్రార్ డా. ఎల్ వి కృష్ణారెడ్డి, వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఆచార్యులు కొలకలూరి మధుజ్యోతి, కీలకోపన్యాసం చేయడానికి విచ్చేసిన మెడ్రాస్ విశ్వవిద్యాలయం ఆచార్యులు తెలుగు శాఖాధ్యక్షులు డా. విస్తాలి శంకరరావు, డా.కె.రత్నశేఖర్, గంప వెంకటరామయ్య, చేపూరి సుబ్బారావు, కె. రత్నశేఖర్, అమెరికా నుండి ఆన్లైన్ లో హాజరైన గూడూరు శ్రీనివాస్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు.

**డా.కె.వి.ఎన్.డి.వరప్రసాద్**

**అంతర్జాతీయ సదస్సు - కన్వీనర్**

## సంపాదకీయం



## స్వేచ్ఛాగానం...

కొంతమందిది యువత
కొంతమందిది నవత
కృష్ణశాస్త్రిది కవిత
ఓ కూనలమ్మా!!

తెలుగు సాహిత్య రసాల వనంలో భావకవితా శాఖను అధివసించి కమ్మని కలకూజితాలని వినిపించిన పికస్వామి దేవులపల్లి కృష్ణశాస్త్రి గారు.నా నివాసం తొలుత గంధర్వలోక మధుర సుషమా సుధాగాన మంజువాటి.. అన్నారు.మృదు మధుర భావాలని, అపురూప పదప్రయోగాల్ని, వినూత్న రస నిర్భర పాత్రలని, సమత మమతానురాగాలను అమృతమయమైన తన కవితా సృష్టి ద్వారా తెలుగువారికి అందించిన అపూర్వ కవితా రాజహంస కృష్ణశాస్త్రిగారు. కృష్ణ పక్షం, ప్రవాసం, ఊర్వశి, పల్లకి వంటి ఖండకావ్యాలు,శర్మిష్ఠ, ధనుర్దాసు, తిరుప్పావు వంటి గేయ నాటికలు,ఉపన్యాసాలు, వ్యాసాలు...ఇలా కృష్ణశాస్త్రి గారి సాహితీ స్వరూపం నిండైన గోదావరిలా ప్రవహించి ఆంధ్ర సారస్వత కేదారాన్ని సస్యశ్యామలం చేసింది.

కృష్ణశాస్త్రి గారు స్వేచ్ఛా కుమారుడు. ఆకులో ఆకుగా, పూవు పువ్వుగా, కొమ్మలో కొమ్మగా మారి గలగలని వీచు చిరుగాలిలో కెరటంగా మారగలిగిన కవి. ఈయనకు ప్రకృతిలో ప్రకృతియై స్వేచ్ఛగా తిరగటం కోరిక.దేశం బ్రిటిష్ వారి చేతుల్లో బానిసగా ఉన్న కాలం. కాబట్టి ప్రజలకు స్వేచ్ఛ కావాలనేది కవి భావన. పైగా జాతీయోద్యమం ముమ్మరంగా నడుస్తున్న రోజుల్లో కృష్ణపక్షం ప్రచురితమైంది. దేశ స్వాతంత్ర్యం కోసం ఎడతెగని పోరాటం జరుగుతున్న సందర్భం. సహజంగా మనిషి స్వేచ్ఛ ప్రియుడు. నిరంతరం స్వేచ్ఛ కోసం పరితపిస్తూ ప్రయత్నిస్తుంటాడు. ఆ పద్ధతే కృష్ణపక్షంలోని స్వేచ్ఛగానం శీర్షికలో వెల్లడైంది.

కవి స్వేచ్ఛ ప్రియత్వం చాలా విషయాల్లో కనిపిస్తుంది. సంప్రదాయానుగతాలైన ఛందస్సులనే కాకుండా కొత్త ఛందస్సుల్ని కూడా గ్రహించి వాటిలో భావాలని బాగా పలికించి రసావిష్కరణ గావించడం, మధ్యలో గేయాన్ని వాడటం కనిపిస్తుంది. ఇది ఆధునిక కవిత్వానికే కొత్త రీతి. నవ్వివోదురు గాక నాకేటి సిగ్గు... నాయిచ్ఛయే గాక నాకేటి వెరపు... అంటూ కవితా మంత్ర నగర విహారం చేసి పరవశించిన మనఃస్థితిలో కృష్ణశాస్త్రి గారు కావించిన స్వేచ్ఛ కవితాన్వేషణ. కవితా భావుకతలో స్వేచ్ఛ, ఆలోచన రీతిలో స్వేచ్ఛ, కవితా నిర్మాణంలో స్వేచ్ఛ అనే త్రిగుణాత్మక స్వేచ్ఛను కృష్ణశాస్త్రి గారు కృష్ణపక్షంలో చూపించారు. ఆయన బాణీ అర్థవంతమైన, అపూర్వమైన స్వేచ్ఛ. విశ్వమే పరవశమై వెంటపాడ జగమునిండ స్వేచ్ఛాగాన ఝురులనింతు..నని పలికిన ఆంధ్రషెల్లీ.ఆవంత్స సోమ సుందర్ గారు అన్నట్లుగా కృష్ణశాస్త్రి వచ్చేసరికి తెలుగు సరస్వతి విపరీతంగా సంబరపడిపోయింది. దారి దొరకని తెలుగు గళ ద్వార సీమలను పొంగేతరంగ హస్తాల పిలుపు తొందర చేసింది. ఆనంద తేజోంబునిధులు కోమల గాంధర్వాన్ని ఆలపించాయి. తెలుగు కవితకు కృష్ణశాస్త్రి నవ వసంత స్పర్శ!!

# రావిశాస్త్రికి నివాళి

**30.07.22 (మీడియాసెల్)** ప్రముఖ రచయిత రాచకొండ విశ్వనాథశాస్త్రి శతజయంతి సందర్భంగా యూనివర్సిటీ సెమినార్ హాల్ లో రావిశాస్త్రి చిత్రపటానికి రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ ఆధ్వర్యంలో "రావిశాస్త్రి సాహిత్య సమాలోచనం" మూడురోజుల అంతర్జాతీయ సదస్సులో రావిశాస్త్రి జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ హాజరై రావిశాస్త్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. "రావిశాస్త్రి సాహిత్య సమాలోచనం" మూడురోజుల అంతర్జాతీయ సదస్సును నిర్వహించేందుకు సహకరించిన వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆన్లైన్ సదస్సులోని రావిశాస్త్రి సాహిత్య ఔన్నత్యంపై విద్యార్థులు, పరిశోధకులు పట్టు సాధించాలని సూచించారు. సదస్సు కన్వీనర్ డా.కె.వి.ఎన్.డి.వరప్రసాద్ మాట్లాడుతూ ఆన్లైన్ లో జరిగిన అంతర్జాతీయ సదస్సుకు హైదరాబాద్ తెలుగుశాఖ ఆచార్య దేవారెడ్డి విజయలక్ష్మి అధ్యక్షత వహించారని అన్నారు. ఈ సదస్సులో "రావిశాస్త్రి – మామిడిచెట్టుకథవైశిష్ట్యం" పై డా.ఎం.లక్ష్మయ్య, "రావిశాస్త్రి నవలల్లో మార్క్సిస్టు దృక్పథం"పై నూనావతు పార్వతి, "రావిశాస్త్రి:లక్ష్మికథ–సామాజిక వాస్తవికత"పై డా.బి.సునీత, "ఆరు సారా కథల్లో మాయ"పై డా.లోపింటి గిరీష్ కుమార్, "రావిశాస్త్రి కథలు–మధ్యతరగతి జీవనం"పై లలిత సాహుకారు, "రాజు మహిషి నవల విశేషణ"పై డా.ఎం.ఫామిదబేగం, "రావిశాస్త్రి నవలలు–సామాజిక వాస్తవికత"పై భూక్యా కాశీరామ్ లు ఆన్లైన్ లో ఉపన్యసించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ డా.కేవీయన్డీ వరప్రసాద్, కో–కన్వీనర్లు డా.టి.సత్యనారాయణ, డా.డి.లక్ష్మీనరసమ్మ,పరిశోధక విద్యార్థులు, సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.


రావిశాస్త్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## కాకినాడ క్యాంపస్ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం



మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్ డా.కమలకుమారి

ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎం. ఎస్. ఎన్ ప్రాంగణంలో ఎన్.ఎస్.ఎస్ మరియు సెట్రాజ్ సంయుక్తంగా నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాంపస్ ప్రిన్సిపల్ డా. ఎం. కమలకుమారి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి పౌరుడి ప్రథమ కర్తవ్యమని అన్నారు. అలాగే మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పర్యావరణ పరిరక్షణకు మొదటి అడుగు మొదలవుతుందని ప్లాస్టిక్ నివారణ, మొక్కల పరిరక్షణ, వ్యర్థాలను సురక్షిత ప్రదేశాల్లో నిర్వీర్యం చేయడం భూ,జల, వాయు కాలుష్యాలను ఏ విధంగా అరికట్టాలో ప్రజలను చైతన్యం చేయడం విద్యార్థులుగా మన ప్రథమ కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సెట్ రాజ్ మేనేజర్ కాశీ విశ్వనాథరావు, సుబ్రహ్మణ్యం, ఎన్.ఎస్.ఎస్ అధికారులు ఎల్. మధు కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గూడెం ఫార్మసీ సమాజ సేవా కార్యక్రమలు




ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, ఫార్మసీ విభాగం వారు తాడేపల్లిగూడెం మండలానికి సమీపంలోని వృద్ధాశ్రమం మరియు కుష్టు వ్యాధిగ్రస్తుల పిల్లల ఆశ్రమానికి బియ్యం బస్తాలు, పండ్లు మరియు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేసే సమాజ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిపార్ట్మెంట్ కోర్స్ కోఆర్డినేటర్ డా.హీరా బట్టు మాట్లాడుతూ ఫార్మసీ విభాగం 2019లో స్థాపించబడింది మరియు డెబ్బై–ఐదు మంది అభ్యుదయ విద్యార్థులతో ముచ్చటగా ముడు సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఫార్మసీ విభాగం క్లబ్ సభ్యుల క్యాంపస్ సమీపంలోని ప్రజలకు మరియు సమాజానికి సేవ చేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం గౌరవనీ య వైస్ ఛాన్సలర్ ఆచార్య మొక్కా జగన్నాథరావు ఈ తరహా కార్యక్రమాలను అన్ని విధాలుగా నిర్వహించేందుకు ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. అలాగే తాడేపల్లిగూడెం క్యాంపస్ ప్రిన్సిపాల్ ఆచార్య కొట్టి శ్రీరమేష్ విద్యార్థులను చైతన్యపరుస్తున్నారని అన్నారు. ఈ సమాజ సేవను నిర్వహిస్తున్నందుకు వృద్ధులు ఎంతో సంతోష పడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. సురేంద్ర బాబు, కె. నిత్యానందరెడ్డి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సామాజిక పరివర్తనతో ఎన్నో ప్రయోజనాలు

**26.07.22 (మీడియాసెల్)**
సామాజిక పరివర్తనతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, సామాజిక మార్పు తీసుకురావాల్సిన బాధ్యత విద్యావంతులపై ఉందని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు.ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్ విభాగం మరియు యునైటెడ్ నేషన్స్ చిల్డ్రన్స్ ఫండ్ (యూనిసెఫ్) సంయుక్త ఆధ్వర్యంలో ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. "రిస్క్ కమ్యూనికేషన్ & కమ్యూనిటీ ఎంగేజ్మెంట్" అనే అంశంపై జరిగిన ఓరియంటేషన్ ప్రోగ్రామ్ కు కన్వీనర్ గా ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డా.బి.కెజియారాణి వ్యవహరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు మాట్లాడుతూ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారాన్ని తీసుకుంటూ ఆరోగ్యవంతంగా జీవించాలని అన్నారు. మనమంతా ఆరోగ్యంగా జీవిస్తూ, సమాజ శ్రేయస్సుకోసం పనిచేయాలని చెప్పారు. నీటిని సద్వినియోగం చేసుకోవాలని గోదావరి నదిని పరిరక్షించుకుంటూ, భావితరాలకు సహజవనరులను అందించాలన్నారు. బాల్య వివాహాలు, డ్రగ్స్ వంటి వ్యసనాలపట్ల అవగాహన కల్పిస్తూ, ఉక్కుపాదంతో అడ్డుకోవాలని చెప్పారు. తరువాత ఎంపానెల్డ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (ఈటీఐ) కోఆర్డినేటర్ డా.పి.రామచంద్రరావు, హైదరాబాద్ నుండి యూనిసెఫ్ సభ్యులు వి.కిషోర్ కుమార్, వరుణ్ కుమార్, రిసోర్స్ పర్సన్స్ బి.పద్మావతి, ఎం. పద్మజ ఫుడ్ అండ్ న్యూట్రిషన్ సామాజిక మరియు ప్రవర్తన మార్పు పద్ధతులు వంటి అంశాలపై చర్చించారు.



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు



# వీడ్కోలు వినోదాలు

## విశ్వవిద్యాలయ విద్యా విభాగం







## డిపార్టుమెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్









## సైకాలజీ విభాగం



### మంచిమాట

**అభివృద్ధి జీవన లక్షణం. మన ఆధ్యాత్మికాదర్శాలతో మనం ప్రపంచమంతటా వ్యాపించాలి.**



Expansion is the sign of life, and we must spread over the world with our spiritual ideals.

– స్వామి వివేకానంద

## నన్నయ అధ్యాపకులు ఐ.ఎస్.ఎన్.రాజుకు డాక్టరేట్

**28.07.22 (మీడియాసెల్)**

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ఎంబీఏ ( పర్యాటకం మరియు ఆతిథ్యం ) అధ్యాప కులు ఇందుకూరి సత్యనారాయణ రాజు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ అందుకున్నారని నన్నయ వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలిపారు. గురువారం యూనివర్సిటీ వీసీ కార్యాలయంలో ఐ.ఎస్.ఎన్.రాజుకు పిహెచ్.డి., ఉత్తర్వులను వీసీ అందజేసారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో సముద్ర తీరప్రాంత పర్యాటకం దాని అభివృద్ధి అనే అంశంపై రాజు పరిశోధన చేసారని తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పర్యాటకం విభాగాధిపతి డా.పి. పూర్ణచంద్ర రావు మార్గదర్శకంలో పిహెచ్.డి పూర్తి చేసారని చెప్పారు. ఐ.ఎస్.ఎన్ రాజుకి రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఓ.ఎస్.డి ఆచార్య ఎస్.టేకి మరియు డిపార్ట్ మెంట్ అధ్యాపకులు అభినందనలు తెలియజేసారు.



పీహెచ్డీ ఉత్తర్వులను అందజేస్తున్న వీసీ జగన్నాథరావు

# డిగ్రీ 3వ సెమిస్టర్ ఫలితాలను విడుదల చేసిన వీసీ

**28.07.22 (మీడియాసెల్)** ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ 3వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను వీసీ తెలియజేస్తూ ఉభయగోదావరి జిల్లాల్లోని డిగ్రీ 3వ సెమిస్టర్ బిఏ, బికామ్, బిబిఏ, బిఎస్సీ, బిసిఏ, ఒకేషనల్ కోర్సులలో మొత్తం 28,545 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాసారని వారిలో 16,385 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని చెప్పారు. ఉత్తీర్ణతా శాతం 57.40 గా ఉందని తెలిపారు. పరీక్ష ఫలితాల వివరాలను యూనివర్సిటీ వెబ్‌సైట్ www.aknu.edu.in ద్వారా పొందవచ్చునని అన్నారు. సమర్థవంతంగా మూల్యాంకనం చేసి ఫలితాలు అందించిన విశ్వవిద్యాలయ పరీక్షా విభాగ అధికారులను, సిబ్బందిని వీసీ అభినందించారు.

# టెట్ పరీక్షలో మంచి మార్కులు పొందండి

## సోషల్ మెథడాలజీ - డీఎస్సీ & టెట్ పేపర్ 1&2

1)తరగతిగదిని చిన్నపాటి సమాజంగా వర్ణించింది ఎవరు?
**జాన్ డ్యూయి**

2)1986 భారత జాతీయ విద్యా విధానం ప్రకారం సాంఘిక అధ్యయనం ద్వారా బోధించవలసిన మౌలిక అంశాలు ఎన్ని?
**10**

3) విద్యార్థులలో సామాజిక సమర్థతను పెంపొందించుట అనునది?
**గమ్యం/ ఆశయం**

4) విద్యా ప్రణాళిక లో విషయాన్ని బట్టి మారనిది ఏది?
**ఆశయం**

5) విద్యా విధానం విద్యా ప్రణాళిక వైపు ప్రయాణిస్తున్నప్పుడు ఆ మార్గంలో ఆచరణ ద్వారా సాధించగలిగే స్థాయిని సూచించే బిందువు ఏది?
**లక్ష్యం**

6) నాగరిక నిర్మాణంలో మానవ జాతి ఐక్యత, అవగాహన ప్రాముఖ్యతని తెలియజెప్పడం దేని బోధనాశయంగా చెప్పవచ్చు?
**చరిత్ర**

7) వినియోగ లక్ష్యముకు చెందిన స్పష్టీకరణ?
**సాధారణీకరించడం**

8) సౌరకుటుంబం అను పాఠమును 8వ తరగతి విద్యార్థి అభ్యసించిన తర్వాత ఒకసారి స్నేహితులతో కలిసి నక్షత్రశాలను దర్శించి వచ్చాడు.దీన్ని బట్టి అతనిలో ఏ లక్ష్యం సాధించబడినదని చెప్పవచ్చు
**అభిరుచి**

9) ఒక విద్యార్థి ఇటీవల బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫానును చక్రవాత వర్షానికి ఉదాహరణగా పేర్కొన్నాడు.ఇందులో సాధించబడిన లక్ష్యం ఏది?
**అవగాహన**

10) ప్రతిపౌరుడు ఆచరించే ప్రాథమిక విధులను విద్యార్థి వివరించగలరు. ఇది ఏ లక్ష్యం యొక్క స్పష్టీకరణ?
**అవగాహన**

11) విధేయత ,వ్యక్తిగత సామాజిక బాధ్యత వంటి అంశాలను విద్యార్థుల్లో పెంపొందించుట అనునది ఈ లక్ష్యమనకు చెందును?
**వైఖరి**

12) ప్రశంస అనునది ఒక
**లక్ష్యం**

13)"గ్రామపంచాయతీ, పురపాలక సంఘం విధులలో పోలికలు,భేదాలు తెలపండి" అనే ప్రశ్న ఏ లక్ష్యంనకు సంబంధించింది?
**అవగాహన**

14)"జరగబోయే ఫలితాలను చెప్పుట" అన్నది ఏ లక్ష్యమునకు సంబంధించినది?
**వినియోగము**

15)" మీరిచ్చిన ఆంధ్రప్రదేశ్ పటములో ధర్మల్ విద్యుత్ కేంద్రాలను గుర్తించండి అన్నది" ఏ లక్ష్యసాధనకు సంబంధించినది?
**నైపుణ్యము**

16) విద్యార్థి అడవుల సంరక్షణ సూచనలు ఇస్తాడు ఇది ఏ లక్ష్యం యొక్క స్పష్టీకరణ?
**వినియోగము**

17) మన దేశంలో జనాభా పెరుగుదలను అరికట్టేందుకు నీవిచ్చిన సూచనలు ఏవి?ఇది ఏ లక్ష్యాన్ని సూచిస్తుంది?
**వినియోగము**

18) ఒక పబ్లిక్ కొలాయి నుంచి వృధాగా పోతున్న నీటిని అరికట్టుటకు ఒక విద్యార్థి చేసిన ప్రయత్నం ఈ లక్ష్యసాధనకు సంబంధించినది?
**వైఖరి**

19) బడ్జెట్ పాఠము విన్న ఒక విద్యార్థి ప్రభుత్వం ప్రవేశపెట్టే లోటుబడ్జెట్ వల్ల కలిగే ఫలితాలను ఊహించగలిగినా ఈ లక్ష్యం నెరవేరినట్లు భావించవచ్చును?
**వినియోగము**

20) ఒక విద్యార్థి పాఠం విన్న తర్వాత పబ్లిక్ ఆస్తులను కాపాడుట అను సామర్థ్యం ఈ లక్ష్యానికి చెందిన ఫలితం?
**వైఖరి**

21)" సెమినార్ లో పాల్గొనుట అనునది" ఈ లక్ష్యం యొక్క స్పష్టీకరణగా చెప్పవచ్చు?
**అభిరుచి**

22) ధర మరియు డిమాండ్ మధ్యగల సంబంధమును వివరించండి అన్న ప్రశ్న ఈ లక్ష్యసాధనకు ఉద్దేశించబడినది?
**అవగాహన**

23)"మీ నియోజకవర్గంలో పోలింగ్ శాతంని మెరుగుపరచుటకు తీసుకోవలసిన చర్యలను సూచించుము" అను ప్రశ్న ఈ లక్ష్యాలను పరీక్షించుట ఉద్దేశించబడింది?
**వినియోగం- సంశ్లేషణ**

24)"వివిధ మతాలు ఉన్న భారతీయ ?ఈ ప్రశ్న ఏ లక్ష్యసాధనకు ఉద్దేశించబడింది?
**వైఖరి**

25)భావవేశ రంగం లక్ష్యాలలోని ఏ దశలో విద్యార్థికి జీవిత తత్వం అభివృద్ధి చెందుతుంది?
**వ్యవస్థాపన**

26) సాంఘిక పరమైన అంశాలు, ప్రకృతి పరమైన అంశాలను కలిపి పరిసరాల అధ్యయనం అనే ఒక విషయంగా రూపొందించుటకు తోడ్పడే ఉపగమం?
**సమైక్యత ఉపగమం**

27) కార్యనిర్వహణ కేంద్రంగా కలిగిన యూనిట్
**బోధన్ యూనిట్**

28) అభ్యసనంలో విద్యార్థులపై భారం పడటానికి గల కారణాలలో వర్తులాకార ఉపగమం ఒకటని విశ్లేషించిన కమిటీ ఏది?
**యస్పాల్ కమిటీ**

29) నేటి,రేపటి అవసరాలకు తగిన విద్యాప్రణాళిక నిశ్చితంగా ఉండి సృజనాత్మకమైన విషయాలపట్ల నిశ్చితమైన మొగ్గు చూపాలి అని పేర్కొన్నది?
**- రేమంట్**

30)పాఠ్యక్రమము, విద్యా ప్రణాళికలు వరుసగా
**ఆచరణ, సిద్ధాంత రూపాలు**

31) విద్యార్థి వాస్తవ,జీవిత సమస్యలను ఎదుర్కోవడానికి తగిన సామర్థ్యాన్ని పెంపొందించే జీవితాన్ని సరిదిద్దుకోగల జ్ఞానాన్ని ఇవ్వడమే ఈ యూనిట్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం?
**- నిర్మాణాత్మక యూనిట్**

32) 5 నుంచి 10 తరగతి వరకు గల "రవాణా విద్య"అనే అంశం ఈ ఉపగమం కింద అమర్చబడింది?
**ఏకకేంద్ర ఉపగమం**

33) ఏ రకమైన విషయ అమరిక విధానంలో "తెలిసిన దానినుండి తెలియని దానికి" అనే సూత్రం ఇమిడి ఉన్నది?
**ఏక కేంద్ర ఉపగమం**

34) విద్యా ప్రణాళిక లో భారం వలన విద్యార్థుల అభ్యసనలో ఆనందం క్షీణించినది అని పేర్కొన్న కమిటీ?
**- జాతీయ సలహా సంఘం నివేదిక**

35) మోరిసన్ రూపొందించిన బోధనా ప్రణాళిక వరుసగా
**అన్వేషణ,ప్రదర్శన,సా%శీ%శీకరణ వ్యవస్థీకరణ,పునపఠనం**

36) విద్యార్థి పెంపొందించే కలిగే కనీస అభ్యసన స్థాయిలను 1988లో గుర్తించిన సంస్థ?
**ఎన్సీఈఆర్టీ**

37)"యూనిట్ ఉపగమం" ఏ మానసిక శాస్త్రజ్ఞుల ఆధారంగా రూపొందించబడింది?
**గెస్టాల్ట్ మానసిక శాస్త్రవేత్తలు**

38) ఆనందదాయక అభ్యసనమును సిఫారుసు చేసినది?
**- ర్ామకృష్ణార్ావు కమిటీ**

39) విషయ సంపూర్ణ సమైక్యతను ప్రాధాన్యత ఇచ్చే ఉపగమం?
**వర్తులాకార ఉపగమం**

40) కఠినస్థాయి ఆధారంగా ప్రాథమిక పాఠశాలస్థాయిలో అతి తక్కువ కఠినస్థాయి గల సాధారణీకరణములతో ఆరంభించి క్రమేణా మాధ్యమిక,ఉన్నత స్థాయి వరకు కఠిన స్థాయి ఎక్కువగా అభ్యసనం విషయాల పరిధి విస్తరించే రీతిలో సాంఘిక శాస్త్ర విద్యా ప్రణాళిక వ్యవస్థీకరించే పద్ధతి?ు
**- కేంద్రీకృత ఉపగమం**

41)రీసోర్స్ యూనిట్ ప్రధానంగా ఎవరి ఉపయోగార్థం ఉద్దేశించబడింది?
**ఉపాధ్యాయులు**

42) మన రాష్ట్రంలో 8,9,10 తరగతుల సాంఘికశాస్త్ర పుస్తకాలయందు రవాణావిద్యను చేర్చుటకు ఏ ఉపగమం ఆధారంగా చెప్పవచ్చు?
**ఏకకేంద్ర ఉపగమం**

43) కరికులం వ్యవస్థాపనలో "మన భూమి పుట్టుక మరియు పరిణామం" అనే శీర్షిక "భూమిపై జీవనము" అనే శీర్షిక కంటే ముందుగా అమర్చబడింది.ఇది ఏ ఉపగమనంకు చెందినది?
**- క్రమానుగత ఉపగమం**

44) రెండు వరుస పిరియడ్ల పథకంలో మేచల్.ఐ.సింప్సన్ ప్రకారం "నియోజిత అధ్యయనం" అనే కార్యకలాపానికి కేటాయించిన కాలవ్యవధి?
**35 ని.**

45)"లోక్ అదాలత్,న్యాయ పరిష్కారాలు" అను అంశం పట్ల అవగాహన కోసం ఈ యుక్తి ఉపయోగించుట ఉత్తమమైనది?
**- సందర్శన**

46) 'రాజ్ ఘాట్'అనునది ఈ రకమైన ఆధారం?
**ప్రాథమిక ఆధారం**

47) 9వ తరగతి విద్యార్థులకు 'గ్రామీణ స్వపరిపాలన సంస్థలు' అను పాఠ్యాంశ బోధనకు ఉత్తమమైన బోధనపద్ధతి?
**ప్రాజెక్టు పద్ధతి**

48) సమస్య పరిష్కారంలో సమస్యను నిర్వహించిన తర్వాత చేయవలసిన పని?
**సమస్యను విశ్లేషించి సమాచ్ార్న్ని సేకరించటం**

49)'బ్రేడీ' ప్రకారం బోధనా పద్ధతి అనగా
**సామాన్యంగా పిలిచే వరుస క్రమచర్యల లాంచన స్వరూపం**

50) డేవిడ్ తార్విక్ ప్రకారం జట్టు బోధనకు అవసరమైన నాలుగు ఉపగమలలో రెండవది?
**-సమవర్తిత విషయాలు**

51) జూన్ మాసంలో కురిసిన వర్షపాతానికి సంబంధించిన విషయాలను విద్యార్థి ఒక దినపత్రిక నుండి సేకరించి వాటిని సుదీర్ఘంగా పరిశీలించి యదార్థలను చెప్పగలగట అనునది ఏ రకమైన దృక్పథం?
**- విశ్లేషణాత్మక దృక్పథం**

52) ప్రత్యక్ష ,పరోక్ష సమాచారం పొందుటకు అవకాశం ఇచ్చే దృక్పదాలు వరుసగా?
**ఆగమన,నిగమన దృక్పథాలు**

53)'గోల్కొండ కోట'అనే మూలాధారం ఏ రకానికి చెందినది?
**పుర్ావస్తు సంబంధమైనది**

54)'బిల్లు చట్టంగా మారుట' అను పాఠ్యాంశంని బోధించుటకు ఉత్తమమైన యుక్తి ఏది?
**- అనుకరణ పార్లమెంట్**

55)ఒక విద్యార్థి తిరుమల,సింహాచలం కొండలపై గల ఉష్ణోగ్రతలను పరిశీలించిన తర్వాత కొండల వంటి ఎత్తైన ప్రదేశాలలో సాధారణ భూఉపరితల ప్రాంతాలకంటే ఉష్ణోగ్రత తక్కువగా ఉంటాయని తెలుసుకొన్నాడు.ఈ సన్నివేశంలో ఇతనికి ఉపయోగపడిన దృక్పథం?
**ఆగమన్ాత్మక దృక్పథం**

56) వ్యాఖ్యానాల సముదాయం మౌఖికంగా గాని,లిఖితంగా గాని ఉండి విభిన్న భావాలను, దృక్పథాలను అందించే చర్చ విధానం?
**సింపోజియం**

57) సింపోజియం వ్యాఖ్యానాల సముదాయంగా ఉంటుంది.ఇది మౌఖికంగా గాని,లిఖితంగా గాని ఉంటుంది.విభిన్న భావాలను అందిస్తుంది అని పేర్కొన్నవారు?
**స్టక్**

58)"జట్టు బోధన-భావన" ఏ దేశంలో ఆవిర్భవించింది?
**అమెరికా(1950)**

59) జట్టుబోధన రూపకల్పనలో నాలుగు ఉపగమాలను సూచించిన వారు?
**డేవిడ్ త్ార్విక్**

60)"మీ గ్రామంలో ఎన్నికల్లో పోలింగ్ శాతం మెరుగుపరచుటకు తీసుకోవలసిన చర్యలను సూచించుము" అను ప్రశ్న ఏ లక్ష్యంనకు ఏ లక్ష్యం నకు సంబంధించినది ?
**వినియోగము**



డా. వి.రామకృష్ణ, సహాయాచార్య,
విద్యా విభాగం, ఆదికవి నన్నయ యూనివర్సిటీ.